క్లుప్తంగా

బాలల హక్కులను పరిరక్షిద్దాం



వీపనగండ్ల: బాలల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడే బాలల హక్కులను పరిరక్షించ గలుగుతామని జిల్లా బాలల పరిరక్షణ సోషల్ వర్కర్ నరేందర్ అన్నారు. సోమవారం వల్లభాపురం గ్రామంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన 1098, 112, 100 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్వాతి, ఉపాధ్యాయులు రవి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ బోనాలు



వనపర్తి రూరల్: మండలంలోని చిమనగుంటపల్లిలో సోమవారం పెద్దమ్మ దేవత బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండల్లో తయారు చేసిన వంటకాన్ని ఊరేగింపుగా పెద్దమ్మ ఆలయానికి తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

యూనిఫాంలు సకాలంలో అందజేయాలి



వీపనగండ్ల: పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో యూనిఫాం అందజేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య ద్వారా నిర్వహిస్తున్న టైలరింగ్ కేంద్రాన్ని సందర్శించి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలలోని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం బిచ్చన్న, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఖిల్లాఘనపురం: వందేమాతరం ఫౌండేషన్, భరత్ ఆర్ట్స్ లెర్నింగ్ అకాడమీ సంయుక్తంగా చేపట్టే కార్యక్రమాల్లో కార్యకర్తలుగా పనిచేయుటకు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల కో–ఆర్డినేటర్ నవనీత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఆ పై చదివిన నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హత ఉండి సంస్థలో పనిచేయాలనేకునే వారు నవనీత సెల్ నంబర్ 93911 03349 ను సంప్రదించాలని కోరారు.

బిర్సాముండాకు నివాళి

వనపర్తిటౌన్: బిర్సాముండా 125వ జయంతిని పురస్కరించుకొని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్ ప్రకాశ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి బూరోజు గిరిరాజాచారి, దేవన్ననాయుడు, వెంకటస్వామి, బీచుపల్లి, కురుమయ్య, రాంబాబు, మాధవాచారి, నరసింహ, రఘునాథ్‌రెడ్డి, హుస్సేన్, గంధం శ్రీకాంత్ పాల్గొన్నారు.

వ్యక్తికి 7 రోజుల జైలు

వనపర్తి రూరల్: శ్రీరంగాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి సోమవారం న్యాయమూర్తి 7 రోజుల జైలు శిక్ష విధించారని ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సురేష్ మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. ఇతడిని వనపర్తి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 7 రోజుల శిక్ష విధించడంతో సోమవారం జైలుకు పంపించామని ఎస్‌ఐ తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

పాన్‌గల్: ఓ యువతిపై హత్యాచారయత్నానికి పాల్పడిన ఘటనపై సోమవారం వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. శాగాపూర్‌లో ఈ నెల 7న రాత్రి ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న ఓ యువతి(21)పై ఇదే గ్రామానికి చెందిన పుట్టపాగ ధనుంజయ్ హత్యాచారయత్నం చేసే క్రమంలో యువతి గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు పారిపోయాడు. ఘటనపై యువతి కుటుంబ సభ్యులు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుట్టపాగ ధనుంజయ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పండుగలా పాఠశాలల ప్రారంభం



వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్‌సురభి, అధికారులు

వనపర్తి: జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం పండగ వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, మహిళా సాధికారతపై రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా సాధికారత, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు, మౌలిక సదుపాయాలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి మహిళను మహిళా సంఘంలో నమోదు చేయించాలని, తద్వారా వారు బ్యాంక్‌ల నుంచి తక్కువ వడ్డీకి రుణం పొంది ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తారన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో బడి బాట కార్యక్రమం కొనసాగుతుందని, గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

31,245 విద్యార్థులకు..

జిల్లాలోని 31,245 మంది విద్యార్థులకు ఒక జత యూనిఫాం మహిళా సంఘాల టైలర్ల ద్వారా కట్టించే కార్యక్రమం పూర్తయ్యిందని, ఇప్పటికే 10 వేల యూనిఫాంలు పాఠశాలలకు పంపించామన్నారు. మిగిలిన దుస్తులు 11వ తేదీ లోపు అన్ని పాఠశాలలకు పంపించి, 12న పాఠ్య, నోటు పుస్తకాలు, ఒక జత యూనిఫాంను విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. యూనిఫాం కుట్టినందుకు మహిళా టైలర్లకు రూ.57.64 లక్షలు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మహిళలకు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం గుర్తించామని, వారికి అప్పగిస్తామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌చార్జ్ యాదయ్య, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీఈవో కార్యాలయం నుంచి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ జనరల్ ఎగ్జామ్స్ గణేష్, సీఎంఓ యుగంధర్, డీపీఎం అరుణ, తదితరులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నాం

వనపర్తి: నియోజవర్గంలో 316 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. 1,200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు 38 ఉన్నాయని, వాటికి బూత్‌లెవల్ అధికారులు ఉన్నారని, త్వరలోనే రేషనలైజేషన్ ప్రక్రియ చేపడతామని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. గుర్తింపు కార్డులు డౌన్‌లోడ్ చేయించి ఓటర్లకు అందజేస్తామని తెలిపారు. ప్రీ రివిజన్ యాక్టివిటీస్‌లో భాగంగా 1,200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలను రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సోమవారం రాష్ట్ర ప్రధాన ఎలక్ట్రోల్ ఆఫీసర్ సి.సుదర్శన్‌రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. రేషనలైజేషన్, బీఎల్‌ఓల నియామకం, గుర్తింపు కార్డు జారీపై గురించి చర్చించారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బూత్ లెవెల్ ఆఫీసర్ తప్పకుండా ఉండేవిధంగా నియామకం చేసుకోవాలని, బూత్ లెవెల్ ఆఫీసర్ సంబంధిత పోలింగ్ కేంద్రం పరిధిలో లేదా సమీప నక్ష పరిధిలో నివాసం ఉండాలని సూచించారు. ఈ ప్రక్రియ జూన్ 20 లోపు పూర్తి కావాలని సూచించారు. జూన్ 25 లోపు కొత్తగా నియామకం అయిన బీఎల్‌ఓతో సహా అందరికీ గుర్తింపు కార్డు అందజేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్‌మోహన్, ఎలక్షన్ డీటీ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్లలో ఆకస్మిక తనిఖీలు



వస్తువుల గడువు తేదీని పరిశీలిస్తున్న కమిషనర్ శశిధర్

ఆత్మకూర్: సూపర్ మార్కెట్లలో వినియోగదారులకు నాణ్యమైన వస్తువలనే విక్రయించాలని, గడువు తీరిన వస్తువులను గుర్తించి పారవేయాలని కమిషనర్ చికినే శశిధర్ అన్నారు. సోమవారం ఆత్మకూర్‌లోని పలు సూపర్‌మార్కెట్లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి వస్తువులు, ఆహార పదార్థాల బరువు, నాణ్యత, గడువు తేదీ, లైసెన్స్‌లను పరిశీలించారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతిరోజు ఫాగింగ్ చేపడుతున్నామని కమిషనర్ చికినే శశిధర్ అన్నారు. సోమవారం ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ అభివృద్ధికి 100 రోజుల కార్యాచరణను రూపొందించి ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లలితాదేవి మండల పూజలు



ఆలయంలో పూర్ణాహుతి సమర్పిస్తున్న భక్తులు

వనపర్తి రూరల్: పెబ్బేరు మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శ్రీ లలితాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం ఆలయంలో అర్చకులు గోవర్ధనాచార్యులు గణపతిపూజ, పుణ్యావచనం, కలశస్థాపన, సతీసమేత నవ గ్రహహోమం, అభిషేకం, శ్రీలలితాదేవి హోమం, శాంతి హోమం, పూర్ణాహుతి, మహా నీరాజనాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, గురుస్వామి, పవన్‌శర్మ, రోహిత్‌శర్మ, పవన్‌కుమార్‌శర్మ, ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డె ఈశ్వర్, పున్న శ్రీనివాసులు, గొడుగు బాలవర్ధన్, మధు, ప్రదీప్, గొడుగు శాంతన్న, బాలగౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు



కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో గల శ్రీదత్తకోటిలింగేశ్వరస్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదట సర్వదేవతా మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు చేసి కోటి నవధాన్యాలతో రుద్ర సహిత నవగ్రహ హోమం చేశారు. బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శ్రీకోటిలింగేశ్వర స్వామివారిని దర్శించుకొని నవగ్రహ హోమం తిలకించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదానం చేశారు.

స్థానిక సమస్యలపై పోరాటానికి సిద్ధం



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

అమరచింత: పట్టణంలోని ఆయా వార్డుల్లో అభివృద్ధిని గత పాలకులు విస్మరించారని, ఆయా కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో అమరచింత మున్సిపాలిటీ 3వ సీపీఐ మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మున్సిపల్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, వచ్చిన నిధులు వినియోగించని కారణంగా నిధులు వెనక్కి వెళ్లాయని, పాలక పక్షం భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చట్లేదని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీపీఐ నిర్మాణాత్మకమైన ఉద్యమాలను ప్రజాపక్షాన చేపట్టాలని కోరారు. అనంతరం సీపీఐ అమరచింత పట్టణ కార్యదర్శిగా రవీందర్‌ను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో భాస్కర్, శ్యాంసుందర్, అబ్రహం, ఇజ్రాయిల్, ఎర్రన్న, కతలప్ప, సోలు పాల్గొన్నారు.

టీయూసీఐ మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రాజు

అమరచింత: మండల కేంద్రంలో ఈనెల 11న జరిగే టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా కోశాధికారి రాజు, మాస్‌లైన్ మండల కార్యదర్శి రాజన్న కోరారు. మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా జిల్లా వ్యాప్తంగా కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేశామన్నారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘం బలోపేతం కోసం ఐఎఫ్‌టీయూను టీయూసీఐలో విలీనం చేశారన్నారు. ఉద్యమాల పురిటి గడ్డపై తొలిసారిగా టీయూసీఐ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సామేలు, మస్లమణి, జిలాని తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగిన తిరంగా యాత్ర



తిరంగాయాత్రలో పాల్గొన్న ప్రజలు

అమరచింత: జవాన్లకు మద్దతుగా 'మేము సైతం మీ వెంటే' అనే నినాదంతో సోమవారం మండల కేంద్రంలో ప్రజలు తిరంగయాత్ర చేపట్టారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది పౌరులు బలి తీసుకున్న మతోన్మాద ఉగ్రవాదుల దాడికి ప్రతి దాడిగా భారత ప్రభుత్వం తీసుకున్న ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో త్రివిధ దళాధికారులకు, రక్షణ దళాలకు మద్దతుగా తిరంగ యాత్ర చేపట్టినట్లు వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, మంత్రి సుధీర్, మేర్వరాజు, మరాఠి అశోక్, మంగ అంజి, వినోద్, రాకేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

నూనెగింజల సాగుపై దృష్టి పెట్టాలి





అమరచింతలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి , కాశీంనగర్‌లో..

అమరచింత: ఒకే రకమైన పంటలు సాగు చేయడం వల్ల భూములు సారం కోల్పోయే ప్రమాదం ఉందని, పంటల మార్పిడితో అధిక దిగుబడి సాధించవచ్చని కేవీకే మదనాపురం హెడ్ సైంటిస్ట్ డాక్టర్ రాజేందర్, డాక్టర్ రమ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వికసిత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు నూనె గింజల పంట సాగుపై అవగాహన కల్పించారు. నూనె గింజలను విత్తుకొనే రైతులు ఐసీహెచ్–5 అనే హైబ్రిడ్ ఆముదం రకం తక్కువ కాల పరిమితి కలిగి ఉండి అధిక దిగుబడి ఇస్తుందన్నారు. ఇలాంటి విత్తనం కావాల్సిన రైతులు మదనాపురం, కేవీకే సెంటర్‌లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ అరవింద్, మేనేజర్ బాల ప్రకాష్‌గౌడ్, సతీష్, ఏఈఓ నందకిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

వీపనగండ్ల: రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ డాకేశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం వల్లభాపురంలో గోవు ఆధారిత ఎరువులు, ఘన జీవామృతం, పంచగవ్య, వేపపిండి తయారీ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు రవీందర్‌రెడ్డి, సాయిరాం, మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలు పాటించాలి

కొత్తకోట రూరల్: అమడబాకులలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు వానాకాలంలో వేసే పంటల్లో రైతులు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు గురించి వివరించారు. పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము సాగు చేయడం ద్వారా నేల సారవంతం అవుతుందన్నారు. మామిడి, వరి, ఆముదం, పల్లి, పామాయిల్ వంటి మొదలైన పంటల సాగులో నూతన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ కె.సురేష్‌కుమార్, డాక్టర్ జవహర్, ఏఓ జాస్మీన్, కొత్తకోట క్లస్టర్ ఉద్యాన అధికారి ఎస్.సురేష్, ఏఈఓ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



అమడబాకులలో..

పంటల మార్పిడితో మేలు

వనపర్తి రూరల్: పంటల మార్పిడి వల్ల భూమిలో భూసారం పెరిగి దిగుబడి అధికంగా వస్తుందని ప్రొఫెసర్ చరణ్‌తేజ్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని కాశీంనగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత జోయల్, ఏఓ కురుమయ్య, ఏఈఓ శ్రీకాంత్, ఉద్యాన శాఖ అధికారి శివతేజ, రైతులు పాల్గొన్నారు.

'నిధులు లేక ఇబ్బందులు పడుతున్నాం'



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

ఆత్మకూర్: గ్రామాల్లో నిధులు లేక తమ జీతాల నుంచి సొంత డబ్బులను అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యల పరిష్కారం కోసం వినియోగిస్తూ ఇబ్బందులకు గురవుతున్నామని పంచాయతీ కార్యదర్శుల వాపోయారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్యదర్శులు నిరసన తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ శ్రీపాద్, ఎంపీఓ శ్రీరాంరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాజు, హరిరాం సాగర్, నరేష్, లక్ష్మీనారాయణ, దాసు, నస్రీన్‌బేగం, శిరీష, రాజీవ్, జైపాల్‌రెడ్డి, భాస్కర్, మణ్యం, వంశీధర్‌రెడ్డి, మహేబూబ్‌ఖాన్ ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

వీపనగండ్ల: మండలంలోని బొల్లారంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సమస్యలు పరిష్కారం కావడం లేదని సీపీఐ నాయకులు నిరసన తెలియజేశారు. 618 సర్వే నంబర్‌లో రైతులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేసి ఇళ్లు నిర్మించుకున్న కుటుంబాలకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. 106 సర్వే నంబర్‌లో భూమిని సాగుచేస్తున్న దళితులకు పట్టాలు అందజేయాలని కోరుతూ తహసీల్దార్ వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.

తడి, పొడి చెత్తను వేరు చేయాలి

వనపర్తిటౌన్: ఇళ్లల్లోని తడి, పొడి చెత్తను వేరువేరుగా నిల్వ చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు పట్టణవాసులకు సూచించారు. ఈ మేరకు 100 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లోని డ్రెయినేజీల్లో మురుగును కామాటీలతో తీయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

వనపర్తిటౌన్: ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో జిల్లా కేంద్రంలోని 28వ వార్డు వెంగళరావు కాలనీలో కాంగ్రెస్ నాయకుడు కోట్ల రవి మూడు బోర్లను ఏర్పాటు చేయించారు. ఈ మేరకు సోమవారం మోటర్లు బిగించి, కాలనీవాసులతో కలిసి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ప్రజలకు ఇబ్బందులు ఉండవని, అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ మొదటి లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో కోట్ల శిరీష, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

గోపాల్‌పేట: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్లు, వచ్చిపోయే దారుల్లో సీసీ కెమెరాలు అమర్చుకుంటే నేరాలను అదుపు చేయొచ్చని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలను గుర్తించొచ్చని సీఐ కృష్ణ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాల ఇన్‌స్టాలేషన్, వాటి పనితీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నవీన్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల వెల్లువ

సాక్షి, నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ రైతుల దరఖాస్తులను వేగంగా పరిశీలించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

- ఆత్మకూర్ మండలంలోని దేవరపల్లి, మోట్లంపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో 28 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ షేక్ చాంద్‌పాషా, డీటీ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ చంద్రశేఖర్, సర్వేయర్ సురేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
- కొత్తకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు పి.కృష్ణారెడ్డి, ఎస్‌జే బోయేజ్, వేముల శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఇందులో 24దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.
- పాన్‌గల్ మండలంలోని గోప్లాపూర్‌లో 8, బుసిరెడ్డిపల్లిలో 9 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డీటీ అశోక్‌కుమార్, ఆర్‌ఐలు తిరుపతయ్య, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.
- వనపర్తి మండలంలోని చిట్యాలలో తహసీల్దార్ రమేష్‌రెడ్డి 26, కడుకుంట్లలో డిప్యూటీ తహసీల్దార్ చక్రపాణి 60 దరఖాస్తులు స్వీకరించారు.
- పెబ్బేరు మండలంలోని గుమ్మడంలో తహసీల్దార్ మురళీగౌడ్ 5, రాంపురంలో డిప్యూటీ తహసీల్దార్ నందకిషోర్ 6 దరఖాస్తులు స్వీకరించారు. శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములలో తహసీల్దార్ రాజు 21 దరఖాస్తులు స్వీకరించారు.

- ఖిల్లాఘనపురం మండలంలోని మామిడిమాడలో 4, సోళీపురంలో 8 ఫిర్యాదులు స్వీకరించినట్లు తహసీల్దార్ సుగుణ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, సీనియర్ అసిస్టెంటు కురుమూర్తి, ఆర్‌ఐ తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



తిర్మలాయపల్లిలో మాట్లాడుతున్న హెచ్‌ఎం

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రొఫెసర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయులు గ్రామాల్లో పర్యటిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న వసతుల గురించి వివరించారు.

- ఆత్మకూర్ మండలంలోని మోట్లంపల్లి, జూరాల తదితర గ్రామాల్లో అధికారులు వేర్వేరుగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజు, ఎంపీడీఓ శ్రీపాద్, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, ఏపీఎం సక్రునాయక్, ఏఏపీసీ చైర్మన్‌సంధ్య, హెచ్‌ఎం వీరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- పాన్‌గల్ మండలంలోని తెల్లరాళ్లపల్లితండా, కేతేపల్లి గ్రామాల్లో ఎంఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు
- అమరచింత మండల వ్యాప్తంగా బడిబాట ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నమ్మ, జీహెచ్‌ఎంలు, కరుణాకర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.
- వనపర్తి మండలంలోని అచ్యుతాపురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రవికుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.
- వీపనగండ్ల మండల కేంద్రంలో తహసీల్దార్ వరలక్ష్మి, మండల విద్యాధికారి నర్సింహులు సమక్షంలో బడిబాట గ్రామసభ నిర్వహించారు.
- మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లిలో బడిబాట గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, నర్సింగాపురంలో ఎంఈఓ ఫరూక్ హుస్సేన్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, మమత, బ్రహ్మం, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.
- కొత్తకోట మండలంలోని అమడబాకుల జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామస్తులతో సమావేశమై చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు.
- ఖిల్లాఘనపురం మండల కేంద్రంతో పాటు అప్పారెడ్డిపల్లి, మామిడిమాడ, ఉప్పరిపల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, ఎంఈఓ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.